Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, అక్టోబరు 24, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కొత్త సీజేఐ ఎంపిక ప్రక్రియ షురూ

న్యూఢిల్లీ: భారత సర్వోన్నత న్యాయస్థానంలో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం గురువారం మొదలుపెట్టింది. నవంబర్ 23వ తేదీన ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో నూతన సీజేఐ ఎంపిక ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. తదుపరి సీజేఐగా మీరు ఎవరిని సిఫార్సు చేస్తారో తెలపాలంటూ ప్రభుత్వం నుంచి అధికారిక లేఖ గురువారం లేదా శుక్రవారం లోపు జస్టిస్ బీఆర్ గవాయ్‌కు చేరుకోనుందని విశ్వసనీయ వర్గాలు గురువారం వెల్లడించాయి.



# గూగుల్ వైజాగ్‌ను ఎంచుకుంది..

## మరి మీ సంగతి ఏంటి?

యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు అబుదాబీలో చంద్రబాబు

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ..
- రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి..
- అమరావతి కొత్త అవకాశాలకు, ఐ ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఉంటుంది..
- విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానం

అమరావతి,:విశాఖపట్నంలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ వస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టామని, ఈ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం ఆయన యూఏఈకి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి రంగంలో పెట్టుబడి పెట్టాలని ప్రముఖ సంస్థ అపెక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ చైర్మన్ ఖలీఫా కొరిని కోరారు. బ్యాటరీ స్టోరేజీ రంగంలో పెట్టుబడులపైనా చర్చించారు. హైకెపాసిటీ బ్యాటరీ స్టోరేజీ ద్వారా గ్రిడ్ డిమాండ్‌ను నిర్వహించేందుకు ఆస్కారం ఉందని అపెక్స్ ప్రతినిధులు ఆయనకు తెలిపారు. సూపర్ కెపాసిటర్స్ తయారీలోనూ అపెక్స్‌కు మంచి పేరుండడంతో ఏపీలో అందులోనూ పెట్టుబడులు పెట్టాలని సీఎం కోరారు. చంద్రబాబు ఆహ్వానాన్ని తప్పక పరిశీలిస్తామని, పెట్టుబడులు

(మిగతా 2వ పేజీలో)





## ఆసియాన్'కు వర్చువల్‌గా

సదస్సును ఉద్దేశించి ఆన్‌లైన్‌లో ప్రసంగించనున్న ప్రధానమంత్రి మోదీ

మోదీకి బదులుగా హాజరుకానున్న విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్



### కర్నూలు జిల్లాలో

## ప్రైవేట్ బస్సులో అగ్నిప్రమాదం

- బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తుండగా ఘటన
- స్కూటర్‌ను ఢీకొట్టడంతో చెలరేగిన మంటలు
- ప్రమాదంలో 25 మంది వరకు ప్రయాణికులు సజీవదహనం
- అత్యవసర ద్వారం పగలగొట్టి బయటపడిన 12 మంది



## ఈ నెల 30న జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ...

- ఈ వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసియా పర్యటన
- ఈ నెల 30న దక్షిణ కొరియాలో చైనా అధినేత జీ జిన్‌పింగ్‌తో కీలక భేటీ
- వాణిజ్య యుద్ధం, శాంతి చర్చలపై ప్రధానంగా దృష్టి
- జపాన్, మలేషియాల్లోనూ పర్యటించనున్న ట్రంప్
- థాయ్‌లాండ్-కంబోడియా మధ్య శాంతి ఒప్పందంపై సంతకాలు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి స్థానిక ఎన్నికలకు వెళ్దాం



- న్యాయ నిపుణులతో చర్చించి తుది నిర్ణయం
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానం
- స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత
- గవర్నర్ ఆమోదంతో త్వరలో ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో టీబీఎంకు స్వస్తి..
- సరికొత్త డ్రిల్లింగ్ పరిజ్ఞానంతో తవ్వకాలు
- 1,500 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు
- మంత్రివర్గం కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై వచ్చే నెల 7వ తేదీన తుది నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం.. ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై న్యాయ నిపుణుల సలహాల ప్రకారం ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం గురువారం రాష్ట్ర సచివాలయంలో సుదీర్ఘంగా సమావేశమై పలు అంశాలపై చర్చించింది. అనంతరం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సచివాలయంలో

(మిగతా 2వ పేజీలో)



## రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది

- జూబ్లీహిల్స్ ప్రచారంలో రౌడీషీటర్లు వీరంగం వేస్తున్నారు
- ఉప ఎన్నికపై సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ఈ ఎన్నికలో రౌడీషీటర్ గెలిస్తే శాంతిభద్రతల పరిస్థితి ఏంటి?
- ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి అడగండి
- రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది
- బీజేపీ గురించి జూబ్లీహిల్స్ ఓటర్లు ఆలోచించడం లేదు
- బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమైంది
- భారీ మెజారిటీయే మన లక్ష్యం

హైదరాబాద్: 'జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీషీటర్‌ను పోటీలో నిలబెట్టి ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టింది. కాంగ్రెస్ ప్రచారంలో రౌడీషీటర్లు పాల్గొంటూ కత్తులు, కటార్లతో ఇప్పుడే వీరంగం వేస్తున్నారు. రౌడీలను

(మిగతా 2వ పేజీలో)



# సీఎం అభ్యర్థి తేజస్వీ

- బిహార్‌లో మహాగఠ్‌బంధన్ నుంచి ఆర్జేడీ యువనేత పేరు ఖరారు
- ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముఖేష్ సహానీ
- ఏకగ్రీవంగా ఎంపిక చేసిన కూటమి నేతలు
- పనికిమాలిన ఎన్డీఏను ఓడిస్తాం: తేజస్వీ యాదవ్

## లక్ష కోట్ల పెట్టుబడులు

# 5 లక్షల మందికి ఉపాధి

- గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణను రూపుదిద్దుతాం
- 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగం 250 బిలియన్ డాలర్లకు..
- ఆస్ బయోటెక్ 2025 సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రప్పించడం ద్వారా 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగ ఆర్థిక వ్యవస్థ విలువ ప్రస్తుతం 80 బిలియన్ డాలర్లు కాగా, 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా త్వరలో 'కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ'ని అమలు చేస్తామని ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, అందులో లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.63 వేల కోట్లుగా ఉందన్నారు. తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ సంస్థ 'ఆస బయో టెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం మెల్‌బోర్న్‌లో సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఆస బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో మంత్రి శ్రీధర్‌బాబు గురువారం కీలకోపన్యాసం



(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
శుక్రవారం, అక్టోబరు 24, 2025



## కర్నూలు జిల్లాలో ప్రైవేట్ బస్సులో అగ్నిప్రమాదం

కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున పెను విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు అగ్నికి ఆహుతై, బూడిదైపోయింది. ఈ ఘోర దుర్ఘటనలో 25 మంది వరకు సజీవ దహనమైనట్లు సమాచారం. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం, కావేరి ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో కల్లూరు మండలం చిన్నటేకూరు వద్దకు రాగానే, వేగంగా వెళ్తున్న బస్సు అదుపుతప్పి ఓ స్కూటర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో బస్సు ముందు భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రయాణికుల్లో చాలామంది గాఢ నిద్రలో ఉండటంతో ఏం జరుగుతుందో గ్రహించేలోపే మంటలు బస్సును పూర్తిగా చుట్టుముట్టాయి. క్షణాల్లోనే అగ్నికీలలు ఎగిసిపడి బస్సు మొత్తం వ్యాపించాయి. కొందరు ప్రయాణికులు అప్రమత్తమై, అత్యవసర ద్వారాన్ని పగలగొట్టుకుని బయటపడ్డారు. ఈ ఘటనలో మొత్తం 12 మంది ప్రాణాలతో బయటపడగా, వారికి కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్సుల ద్వారా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు పూర్తిగా దగ్ధం కావడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నెల 30న జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వారం ఆసియాలో కీలక పర్యటన చేపట్టనున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న అమెరికా–చైనా వాణిజ్య యుద్ధానికి ముగింపు పలికే దిశగా ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా దక్షిణ కొరియాలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ట్రంప్ జరపనున్న సమావేశంపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ నెల 30న ఈ కీలక భేటీ జరగనుందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ గురువారం వెల్లడించారు. శుక్రవారం వాషింగ్టన్ నుంచి బయలుదేరనున్న ట్రంప్, ఆసియా–పసిఫిక్ ఆర్థిక సహకార (%ఞూాజుజ%) సదస్సులో పాల్గొంటారు. గతంలో వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో జిన్‌పింగ్‌తో సమావేశాన్ని రద్దు చేసుకుంటానని హెచ్చరించిన ట్రంప్, తాజాగా "అన్ని విషయాలపై ఒప్పందం" కుదుర్చుకోవాలని ఆశిస్తున్నట్లు బుధవారం వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల చైనా రేర్ ఎర్త్ లోహాలపై ఆంక్షలు విధించడంతో ఇరు దేశాల మధ్య విభేదాలు మరింత ముదిరాయి. ఈ నేపథ్యంలో ఈ భేటీ ఫలితంపై ప్రపంచ మార్కెట్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఈ పర్యటనలో భాగంగా ట్రంప్ మొదట మలేషియా చేరుకొని ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య సదస్సులో పాల్గొంటారు. అక్కడ థాయ్‌లాండ్, కంబోడియా మధ్య చారిత్రక శాంతి ఒప్పందంపై సంతకాలను పర్యవేక్షించనున్నారు. "ఈ శాంతి చర్చల సానుకూల ఫలితాలను అధ్యక్షుడు ట్రంప్ చూడాలని ఆసక్తిగా ఉన్నారు" అని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం తెలిపారు. అనంతరం జపాన్‌లో పర్యటించి, ఆ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇటీవల నియమితులైన సనాయ్ తకైచీతో సమావేశమవుతారు. దక్షిణ కొరియాలో ట్రంప్ పర్యటన మరింత కీలకం కానుంది. అక్కడి అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో భేటీ అవ్వడంతో పాటు, వ్యాపారవేత్తలతోనూ సమావేశమవుతారు. మరోవైపు ట్రంప్ పర్యటనకు కొద్ది రోజుల ముందే ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడం ఉద్రిక్తతలను పెంచింది. దీంతో సైనిక రహిత జోన్ (డీఎంజెడ్)లో పర్యటనలను దక్షిణ కొరియా నిలిపివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో మరోసారి సమావేశమయ్యే అవకాశాలున్నాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై వైట్ హౌస్ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# సీఎం అభ్యర్థి తేజస్వీ

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరంలో విపక్ష మహాగఠ్‌బంధన్ (మహాకూటమి) తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించింది. ఊహాగానాలకు తెరదించుతూ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి గా రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) యువనేత తేజస్వీ యాదవ్ పేరును కూటమి పక్షాలు ఏకగ్రీవంగా ఖరారు చేశాయి. తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ(వీఐపీ) అధినేత ముఖేష్ సహానీ పేరును ప్రకటించాయి. సీఎం, డిప్యూటీ సీఎం అభ్యర్థుల ఎంపికపై కొన్నిరోజుపాటు జరిగిన చర్చోపచర్చలు ఎట్టకేలకు ముగిశాయి. కూటమి నేతలు గురువారం పట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిహార్‌లో మార్పు కోసం ఏడు పార్టీల మహాగఠ్‌బంధన్ ఐక్యంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా యువనేత తేజస్వీ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజస్తాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ చెప్పారు. ఆయన నవ యువకుడు అని, ఏది చెబితే అది చేస్తారని, ఇచ్చిన హా మీలకు కట్టుబడి ఉంటారని వెల్లడించారు. కూటమిలో కీలక నేత ముఖేష్ సహానీ పేరు ప్రతిష్టలను దృష్టిలో పెట్టకొని ఆయనను డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బిహార్‌లో సామాజిక నిర్మాణాన్ని పరిగణనలోకి తీసుకొని సీఎం, డీప్యూటీ సీఎం అభ్యర్థులను ఖరారు చేశామని వెల్లడించారు. తమ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతోపాటు కూటమి నేతలను సంప్రదించి తుది నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కూడా మరికొందరిని ఉప ముఖ్యమంత్రులుగా నియమిస్తామని స్పష్టంచేశారు.

## రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇజ్జత్ (గౌరవం) ఉంటుందా? రౌడీషీటర్‌గా పేరున్న కాంగ్రెస్ అభ్యర్థి పొరపాటున గెలిస్తే నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉంటుంది. రౌడీషీటర్ కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించి నియోజకవర్గ గౌరవంతోపాటు హైదరాబాద్‌లో శాంతిభద్రతలను ఓటర్లు కాపాడుకుంటారనే నమ్మకం ఉంది'అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలతో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలనపై అవగాహన కల్పించి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీ సాధించేలా కష్ట పడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఎర్రవల్లి నివాసంలో గురువారం కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. సుమారు మూడు గంటలపాటు సాగిన సుదీర్ఘ సమావేశంలో పార్టీ అభ్యర్థి గెలుపు, భారీ మెజారిటీ సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.

## ఆసియాన్'కు వర్చువల్‌గా

న్యూఢిల్లీ: మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో ఈ నెల 26 నుంచి 28వ తేదీ దాకా జరుగనున్న అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఈస్ట్ ఆసియన్ నేషన్స్(ఆసియాన్) 22వ శిఖరాగ్ర సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా హాజరుకానున్నారు. ఆయన గురువారం మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో మాట్లాడారు. ఆసియాన్ సదస్సుకు స్వయంగా హాజరుకాలేనని, వర్చువల్‌గా ప్రసంగిస్తానని తెలియజేశారు. "నా మిత్రుడు అన్వర్ ఇబ్రహీంతో చక్కటి సంభాషణ జరిగింది. ఆసియాన్‌కు సారథ్యం వహిస్తున్నందుకు ఆయనకు అభినందనలు తెలియజేశా. వచ్చేవారం జరిగే సదస్సు విజయవంతం కావాలని కోరుకుంటున్నా. ఈ సదస్సులో వర్చువల్‌గా పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఆసియాన్%–%ఇండియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలన్నదే నా ఆకాంక్ష" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. షెడ్యూలింగ్ సమస్య వల్లే మోదీ ఆసియాన్ సదస్సుకు వెళ్లలేకపోతున్నట్లు తెలుస్తోంది. ఆయనకు బదులు ఈ సదస్సులో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్



ట్రంప్ సైతం హాజరు కాబోతున్నారు. మలేషియాలో మోదీ, ట్రంప్ ప్రత్యేకంగా సమావేశమవుతారని తొలుత ప్రచారం జరిగింది. మోదీ గైర్హాజరు కానుండడంతో ఈ భేటీ లేనట్లే. అలాగే మోదీ మలేషియాకు వెళ్లడం లేదు కాబట్టి కాంబోడియా పర్యటన కూడా వాయిదా పడినట్లేనని స్పష్టమవుతోంది. ఆసియాన్ 1967 ఆగస్టు 8న ఐదు దేశాలతో ఏర్పాటయ్యింది. ప్రస్తుతం ఈ కూటమిలో ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, బ్రూనై, వియత్నాం, లావోస్, మయన్మార్, కాంబోడియా దేశాలకు సభ్యత్వం ఉంది. ఆసియాన్%–%భారత్ మధ్య 1992లో భాగస్వామ్యం మొదలయ్యింది. 1995 డిసెంబర్‌లో పూర్తిస్థాయి భాగస్వామ్యంగా, 2002లో శిఖరాగ్ర స్థాయి భాగస్వామ్యంగా, 2012లో వ్యూహాత్మక భాగస్వామ్యంగా సంబంధాలు బలపడ్డాయి. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ తదితర రంగాల్లో ఇరుపక్షాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి. ట్రంప్ నుంచి తప్పించుకోవడానికే మోదీ వెళ్లడం లేదు: కాంగ్రెస్ ఆసియాన్ సదస్సుకు స్వయంగా హాజరుకాకూడదని, వర్చువల్‌గా ప్రసంగించాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ గురువారం 'ఎక్స్'లో తప్పుపట్టారు. మోదీ కౌలాలంపూర్‌కు వెళ్లకపోవడానికి అసలు కారణం వేరే ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎదురుపడకుండా తప్పించుకోవడానికే మోదీ ఆసియాన్ సదస్సుకు దూరంగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపేశానంటూ ట్రంప్ ఇప్పటిదాకా 53 సార్లు చెప్పారని అన్నారు. అలాగే రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనుగోలు చేయదనిమోదీ హామీ ఇచ్చారంటూ కూడా ఐదుసార్లు చెప్పారని గుర్తుచేశారు. ట్రంప్ ప్రకటనలను మోదీ కనీసం ఖండించలేదని ఆరోపించారు. పైగా ట్రంప్‌ను ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారని మండిపడ్డారు. ట్రంప్‌ను స్వయంగా కలిసి మాట్లాడే ధైర్యం మన ప్రధానమంత్రికి లేదని జైరామ్ రమేశ్ ధ్వజమెత్తారు.

# లక్ష కోట్ల పెట్టుబడులు..
# 5 లక్షల మందికి ఉపాధి

చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో గడిచిన రెండేళ్లలో తెలంగాణ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళికలు, అవకాశాలు, పెట్టు బడులకు ఉన్న అనుకూల తలను మంత్రి వివరించారు.

### అత్యుత్తమ లైఫ్‌సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్

'ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్‌కు చోటు దక్కి ంది. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన హైదరాబాద్ నిలిచింది. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు కాగా, 2024 నాటికి నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగు లకు చేరింది. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో భవిష్యత్ బయో %–%డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసు కుంది. ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ సద స్సు 'విక్టోరియా తెల ంగాణ ఇన్నోవేషన్ కారిడార్'కు నాంది పలకాలి'అని శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో హైదరా బాద్‌లో జరిగే బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను మంత్రి ఆహ్వానించారు. సదస్సులో విక్టోరియా మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియ ర్సన్, ఆస్ బయోటెక్ చైర్మన్ డాక్టర్ జేమ్స్ క్యాంప్‌బెల్, తెల ంగాణ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ పాల్గొన్నారు.

# నేడు బిహార్‌కు మోదీ, అమిత్‌షా

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా బిహార్‌లో పర్యటించనున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రక టించిన తర్వాత తొలిసారి మోదీ బిహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. అమిత్ షాకు ఇది రెండో పర్యటన. ఎన్డీయే తరఫున శుక్రవారం ఈ ఇద్దరు నేతలు మొత్తం నాలుగు బహిరంగ సభల్లో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. భారత రత్న, బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ సొంత జిల్లా సమస్తిపూర్ నుంచి ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. అక్కడ నిర్వహించనున్న భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం.. బెగుసరాయ్‌లో మరో బహిరంగ సభలో పాల్గొంటారు. హోం మంత్రి అమిత్ షా సివాన్, బక్సర్‌ల్లో జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఈ నెల 30వ తేదీన కూడా ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ముజఫర్‌పూర్, ఛప్రాలలో బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఇద్దరు కీలక నేతలు ఎన్నికల ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర బీజేపీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. మరోవైపు పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి ఎన్నికల ప్రచారంతో రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత పెరుగుతుందని, ఎన్డీయే ప్రచారానికి మరింత ఊతం ఇస్తాయని ఆ వర్గాలు చెబుతున్నాయి.

### 28న మహాగఠ్‌బంధన్ మేనిఫెస్టో విడుదల

బిహార్ ఎన్నికల కోసం మహాగఠ్‌బంధన్ మేనిఫెస్టోను ఈ నెల 28న పట్నాలో విడుదల చేసే అవకాశం ఉంది. మొదటి దశ పోలింగ్‌కు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఆ తర్వాత రెండో దశ ఎన్నికల కోసం కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఛత్ పూజ తర్వాత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంకా గాంధీ కూడా ప్రచారంలో పాల్గొంటారని మహా కూటమి వర్గాలంటున్నాయి.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి,
# స్థానిక ఎన్నికలకు వెళ్దాం


(మొదటి పేజీ తరువాయి)

విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై నవంబర్ 3న హైకోర్టులో జరగనున్న విచారణలో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. నవంబర్ 7న మళ్లీ మంత్రివర్గ సమావేశం నిర్వహించి రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ తీర్మానించినట్లు వివరించారు. శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టు సొరంగం తవ్వకాల కోసం ఇప్పటి వరకు అనుసరించిన టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) విధానాన్ని పక్కనబెట్టి, అత్యాధునిక డ్రిల్లింగ్ పరిజ్ఞానంతో మిగతా పనులు పూర్తిచేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. దివాళా పరిష్కార ప్రక్రియను ఎదుర్కొంటున్న నిర్మాణ సంస్థ జయప్రకాశ్ అసోసియేట్స్‌తో గతంలో చేసుకున్న ఒప్పందాన్నే కొనసాగిస్తూ ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా 2026 చివరి నాటికి లేదా 2027 ప్రారంభం నాటికి లేదా 2028 జూన్‌లోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. జలయజ్ఞంలో భాగంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీశైలం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా ఫ్లోరైడ్ బాధిత నల్లగొండ జిల్లాకు 30 టీఎంసీల కృష్ణా జలాలను తరలించి 3.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణం ప్రాజెక్టును గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. 44 కి.మీ.ల సొరంగం తవ్వాల్సి ఉండగా, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 31%–%32 కి.మీల తవ్వకాలు జరిగాయని, ఆ తర్వాత 10 ఏళ్లలో బీఆర్ఎస్ సర్కారు 2%–%2.5 కి.మీ.ల మేర మాత్రమే తవ్వకాలు జరిపిందని విమర్శించారు. ప్రపంచంలోనే అతి పొడువైన 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటివరకు 35 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది. మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగం తవ్వడానికి అటవీ, పర్యావరణ, వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని కేబినెట్ తీర్మానించింది. రాష్ట్రంలో 1,500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర కేబినెట్ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ యూనిట్లను ఎక్కడ ఏర్పాటుచేయాలనే అంశంపై విద్యుత్ శాఖ తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నిర్మించిన 62.5 మెగావాట్ల థర్మల్ బీ%–%స్టేషన్‌ను తొలగించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యుత్తు అవసరాలు, రాబోయే పదేళ్ల విద్యుత్ డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయాలని విద్యుత్ శాఖను కేబినెట్ ఆదేశించింది. సౌర, బ్యాటరీ స్టోరేజీ, రివర్స్ పంపింగ్ ద్వారా అందుకు అవసరమైన విద్యుదుత్పత్తికి వ్యూహాలు సిద్ధం చేయాలని కోరింది.

# గూగుల్ వైజాగ్ ను ఎంచుకుంది...

(మొదటి పేజీ తరువాయి)

పెడతామని అపెక్స్ హామీ ఇచ్చింది. అపెక్స్ సూపర్ కెపాసిటర్ ఉత్పత్తులను రాష్ట్రానికి పంపాలని సీఎం కోరగా.. తప్పనిసరిగా పంపుతామని, సముద్రమార్గంలో వాటిని పంపుతామని చైర్మన్ ఖలీఫా తెలిపారు. ఆతిథ్య రంగంలోనూ ఈ సంస్థ ఉండడంతో అందులోనూ పెట్టుబడులకు చంద్రబాబు ఆహ్వానించారు. అనంతరం పునరుత్పాదక ఇంధన రంగంలో పేరొందిన మస్దార్ సంస్థ సీఈవో మొహమ్మద్ జమీల్ అల్ రమాహీతో ఆయన భేటీ అయ్యారు. ఏపీ–మస్దార్ మధ్య భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. సౌర, పవన, గ్రీన్‌హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో దిగ్గజ సంస్థ అగ్తియా గ్రూప్ సీఈవో సల్మీన్ అల్మేరీతోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. హార్టీకల్చర్, ఆక్వా కల్చర్‌లో ఏపీలో పెట్టుబడులకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని.. రాష్ట్రంలో కోకో ఉత్పత్తి జరుగుతోందని.. చాక్లెట్ పరిశ్రమ ఏర్పాటుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని పరిశీలించాలని కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అవసరమైన అపారమైన వనరులు ఏపీలో ఉన్నాయని, ఒకసారి పర్యటించాలని సీఎం విజ్ఞప్తి చేయగా.. అగ్తియా సీఈవో సానుకూలంగా స్పందించారు. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీతో జరిగిన సమావేశంలో.. ఏపీలో మాల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెడుతున్న పెట్టుబడులపై చర్చించారు. యూఏఈకి చెందిన సంస్థలతో ఏపీలో పెట్టుబడులు పెట్టించేందుకు సహకరించాలని యూసఫ్ అలీని సీఎం కోరారు. దక్షిణాసియాలో సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం ఉన్న ఏపీ.. ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని చంద్రబాబు స్పష్టం చేశారు. అబూధాబీలోని అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఏ స్క్వేర్‌లో అబూధాబీ నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ఆయన సమావేశమయ్యారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అనువుగా ఉన్నట్లు తెలిపారు. సదరు కంపెనీ–ఏపీ మధ్య సాంకేతిక సహకారంపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని ఈ భేటీలో నిర్ణయించారు. అనంతరం అబూధాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ42 సీఈవో మన్సూర్ అల్ మన్సూరీతోనూ సీఎం సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సేవలు జనవరి



నుంచి అందుబాటులోకి వస్తాయని వారికి తెలిపారు. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్ టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 సంస్థను.. ఏఐ డేటాసెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. రెండో రోజు పర్యటనలో చంద్రబాబు అబూధాబీలో ప్రభుత్వ విభాగాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో మొత్తం 9 సమావేశాలు నిర్వహించారు.

# బోడుప్పల్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు!

బోడుప్పల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 23 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోయింది. అవినీతి, అక్రమ కట్టడాల్లో బోడుప్పల్ కార్పొరేషన్ దూసుకుపోతుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలదారులకు వత్తాసు పలుకుతున్నారు. అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడని కమిషనర్, మునిసిపల్ అధికారులు, అధికార పార్టీ నాయకుల అండ దండలతో అవినీతికి, అక్రమాలకు అడ్డగా మారిన బోడుప్పల్ 15వ డివిజన్, ప్రతిపక్ష పార్టీలు మరియు ప్రజలు, ప్రజావాణిలో ఎన్నో ఫిర్యాదులు చేసిన కూడా అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడుతు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు, కార్పొరేషన్ లో ఎంత అవినీతి జరిగినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక




పోవడంలో అంతర్యమేమిటి..? బోడుప్పల్ కమిషనర్ అధికార పార్టీ నాయకులు చెప్పిందే వేదంగా వింటూ వారి చెప్పిన చోట డ్రైనేజీ, రోడ్లు వేస్తూ అవినీతి, అక్రమాలు చేసుకో అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. అనే ఆరోపణలు బోడుప్పల్ కార్పొరేషన్ లో వెలువడుతున్నాయి. ఒక పేదవాడు 60 గజాల స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ఇంటి నెంబర్, పర్మిషన్ కోసం అప్లై చేసుకుంటే, నాన సాకులు చెబుతూ ఇబ్బంది పెడతారు. కార్పొరేషన్ అధికారులు మరి వక్ఫ్ బోర్డు భూమిలో అనేక అక్రమ నిర్మాణాలకు, ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇచ్చి అవినీతికి పాల్పడుతున్న రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ మౌనం వహించడంలో అంతర్యం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..బోడుప్పల్ ప్రాంతంలో ఏ డివిజన్ లో చూసిన రోడ్లు, పార్కులు, వక్ఫ్ బోర్డు భూములు, ప్రభుత్వ స్థలాలు, నాలాలపై అక్రమ నిర్మాణాలు చేస్తున్న పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణా దారులను కట్టడి చేసి బోడుప్పల్ కార్పొరేషన్ ఆదాయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కార్పొరేషన్ లోని ప్రతిపక్ష పార్టీలు, మరియు ప్రజలు కోరుకుంటున్నారు.




## చదువుతో పాటు క్రీడలలో రాణించిన విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో అయినా రాణించగలరు

### వైష్ణవి విద్యాసంస్థల ఛైర్మన్ మొహమ్మద్ కబీర్

SSMPE క్రీడా వార్షికోత్సవం FIESTA 2025 సికింద్రాబాదులో స్థానిక జింఖానా క్రీడా ప్రాంగణం రెండు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహించారు.ఇందులో దాదాపు 65 పాఠశాలలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా వైష్ణవి విద్యాసంస్థల ఛైర్మన్ మొహమ్మద్ కబీర్ ముఖ్య అతిథిగా పాల్గొనిలి విద్యార్థులను ఉద్దేశించి క్రీడలలో పాల్గొనడం వలన విద్యార్థులు మానసిక ఉత్తేజం కలిగి జీవితంలో క్రమశిక్షణ తో మెలిగివుంటారని మరియు చదువుతో పాటు క్రీడలలో ముందున్న విద్యార్థులు ఏ రంగం అయినా రాణిస్తారని తెలియచేశారు. ఆటలలో గెలిచిన విద్యార్థులకు మరియు విద్యార్థిను ఈ పోటీలలో శిక్షణ ఇచ్చిన PET నవీన్ మరియు నరసింహ, కోఆర్డినేటర్లు అమాన్, సోఫియాన్ లకు కూడా అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో SSMPE స్పోర్ట్ ఛైర్మన్ సుబీర్ ఖాన్,కృష్ణవేణి విద్యా సంస్థల ఛైర్మన్ ఎం ఎం షరీఫ్, మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ రాజు సంఘాని, గాయిత్రి విద్యా సంస్థల ఛైర్మన్ శ్రీనివాస్, ఖానాపూర్ అసెంబ్లీ BRS ఇంచార్జ్ భుఖ్య జాన్సన్ నాయక్, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణ, భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, అక్టోబర్23(వాయిస్ టుడే): 132 – జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్ లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ మరియు భద్రతకై చేపట్టవలసిన చర్యలపై సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రహరీ గోడ నిర్మాణంతో నేరాల నియంత్రణ జరగడంతో పాటు భద్రత కట్టుదిట్టమవుతుందని, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. నేరాల నియంత్రణ విషయంలో కాలనీ వాసుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ విజయ్ వర్ధన్, డిఐ అజయ్ కుమార్, సంక్షేమ సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పుప్పాల నాగరాజు, సభ్యులు ఇంద్రా రెడ్డి, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో కార్తీక మాస పూజలు



హైద్రాబాద్ (వాయిస్ టుడే): కార్తీక మాసం పురస్కరించుకొని సోలాపూర్ పవర్ ఫుల్ బృందం గురువారం వేములవాడ రాజరాజేశ్వరి పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఉదయం రాజరాజేశ్వరి దేవాలయం వేములవాడ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజ రాజేశ్వరి దేవిని వేడుకు న్నారు. ఈ పూజా కార్య క్రమంలో సోలాపూర్ వెంకట్, దినేష్, గణేష్ తది తరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### కేవైసీస్ రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ



సికింద్రాబాద్/బోడుప్పల్, అక్టోబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు శ్రీ ఎస్ వి ఎస్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కేవైసీస్ రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమలానగర్ లో హాస్పిటల్ డైరెక్టర్ పాశం రాజేష్ ఆధ్వర్యంలో శ్రీ ఎస్ వి ఎస్ ఆస్పత్రి వారు వైద్య శిబిరం ఏర్పాటు చేయగా కేవైసిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ, కమల నగర్ కాలనీ అధ్యక్షుడు కొత్త మురళి గౌడ్, చిన్నక్రాంతి కాలనీ అధ్యక్షుడు మెడ బాపు రాజు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. కమల నగర్ తో పాటు చిన్న క్రాంతి కాలనీ, జయశ్రీ కాలని, యాదయ్య నగర్ వివిధ కాలనీల ప్రజల కు జనరల్ చెకప్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, గుండె, నెఫ్రాలాజీ, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు త్రివిక్రమ్,రంగస్వామి, రవిచందర్, నరేష్,రజిని కుమారి, సాయి శశాంక్, రాకేష్, సాయిభార్గవ్, కాలని వాసులు సోమేష్ యాదవ్, బాల్ రాములు, నిలుగొండ వెంకటేష్ గౌడ్,రాజేందర్ రెడ్డి, చిందమ్ భాస్కర్, పోలు విక్రమ్ గౌడ్, నరేష్, శ్రీకాంత్, కరుణాకర్, సుర్వీ బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## దోబీ బిల్లులను వెంటనే చెల్లించాలి

**తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం....**

**మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కు వినతిపత్రం....**

**బిల్లుల విడుదలకు మంత్రి హామీ....**

సికింద్రాబాద్, అక్టోబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): మైనార్టీ గురుకులాల్లో పిల్లల డ్రస్సులు, స్కూల్ యూనిఫామ్ బట్టలు, శుభ్రం చేసే రజక వృత్తిదారులకు సంవత్సరకాలం నుంచి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, అందువల్ల రజక వృత్తిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రజక వృత్తిదారుల బిల్లులను చెల్లించాలని సాంఘిక గిరిజన మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కు తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం వినతిపత్రం సమర్పించింది. ఈ మేరకు శుక్రవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లోని మంత్రి నివాసంలో ఆయన కలిసి ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెరిగిన ముడి సరుకుల ధరలు రవాణా చార్జీలు పెరిగినందున ప్రభుత్వం చెల్లించే ధరలు గిట్టుబాటు కావడం లేదని తరలి విషయంలో నూ పునర్ ఆలోచించి ధరలు పెంచాలని కోరారు. స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దోబీ బిల్లులను వెంటనే చెల్లించాలని సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. రాష్ట్రంలో 204 మైనారిటీ గురుకుల పాఠశాలలో కాలేజీలో పిల్లల డ్రెస్సులు శుభ్రం చేస్తున్నటువంటి రజక వృత్తిదారులకు చెల్లించాల్సిన రెండు కోట్ల రూపాయలు పాత బిల్లులు వెంటనే చెల్లించి వారందరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. జీతాల నీ పెంచే విధంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ, నాయకులు చెరుకు వెంకన్న, పేద్దింటి రాజు, కోట్ల వీరేష్, ఖమ్మం పాటి సుమలత, వై అనిత, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అధ్యాపకులను వేధించడం సరికాదు

### ఓయూ టీచర్స్ అసోసియేషన్

సికింద్రాబాద్, అక్టోబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులను వివిధ కారణాలతో వేధించడం సరికాదనీ ఔటా ప్రసిడెంట్ ప్రొ మనోహర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) జనరల్బాడీ సమావేశం ఓయూ సైన్స్ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఔటా ప్రసిడెంట్ ప్రొ మనోహర్ మాట్లాడుతూ నాన్ టీచింగ్, టీచింగ్, విద్యార్థుల మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనీ కోరారు. కానీ అధ్యాపకులను వేధించడం మానాలనీ డిమాండ్ చేశారు. వైస్ చాన్సలర్ అధ్యాపకుల పై కేసులు పెట్టడం సమంజం కాదన్నారు. యూనివర్సిటీలో రెగ్యూలర్ అధ్యాపకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా ఇటీవల జరిగిన సీఏఎస్ ఇంటర్వ్యూల్లో అవకతవకలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఔటా ఉన్న ఓసీ అధ్యాపకుల పై ప్రయోగించడం సరైంది కాదన్నారు. అధ్యాపకులపై ఇప్పటికే పెట్టిన కేసులను వీసి వాపస్ తీసుకోవాలనీ జనరల్బాడీ సమావేశం అభిప్రాయపడింది. యూనివర్సిటీ సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణపై ఔటా ప్రకటిస్తుందన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్లు నతానియేల్, వెంకటేశ్వర్రావు, దాదాపు 100 మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు.



## SSMPE FIESTA 2025 విజయభేరి మోగించిన వైష్ణవీ పాఠశాలల విద్యార్థులు

SSMPE వార్షిక క్రీడా పోటీలు రెండు రోజుల పాటు సికింద్రాబాద్ జింఖానా స్టేడియం నిర్వహించారు. దీనిలో భాగంగా DADGE బాల్ అండర్ 12 1st ప్లేస్ శ్రేయాస్ టీమ్ , Tug of war 1st ప్లేస్ లతీఫ్ టీమ్,కబడ్డీ 1st ప్లేస్ తనీష టీమ్,ఖో ఖో 2nd ప్లేస్ రోషిణి టీమ్,100 మీటర్ల రన్నింగ్ అండర్ బి 14 బాయ్స్ 1st ప్లేస్ రీజాన్ సైఫ్ మరియు 100 మీటర్ల అండర్ బి12 బాయ్స్ 3rd ప్లేస్ M. కార్తికేయ 100 మీటర్ల రన్నింగ్ అండర్ 14 గర్ల్స్ 3rd ప్లేస్ శివగీతిక అండర్ 14 లాంగ్ జంప్ 3rd ప్లేస్ బాయ్స్ D. మణిదీప్ అండర్ 14 లాంగ్ జంప్ గర్ల్స్ 3rd ప్లేస్ విజయేశ్వరి విద్యార్థినులు తమదైన ప్రతిభ కనబర్చి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా లివైష్ణవి విద్యాసంస్థల ఛైర్మన్ మొహమ్మద్ కబీర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ క్రీడలలో ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ పోటీ శిక్షణ ఇచ్చిన %ూజు% నవీన్, నరసింహ మరియు కోఆర్డినేటర్ అమాన్, సోఫియాన్ అభినందించడం జరిగింది.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం ప్రజలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 23(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాలను అందజేయడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బొడ్డు రవి, లింగం యాదవ్, బాలరాజ్, మోతే శ్రీనివాస్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, సునీల్ చౌదరి, నాయుడు, రంగా, ఎల్లేష్, మూర్తి, కోటేశ్వరరావు, సురేష్, ప్రసాద్, యాదవ రావు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎంటి మెషిన్ టూల్స్‌ను సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నా ఎంపీ రఘునందన్ రావు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 23(వాయిస్ టుడే) ఎం. రఘునందన్ రావు పార్లమెంట్ సభ్యులు (మెదక్), హెచ్ఎంటి మెషిన్ టూల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికుల సమస్యలను క్షుణ్ణంగా విని, హెచ్ఎంటి జనరల్ మేనేజర్ (జీటీమ్) అంజర్ షాహీన్ కలిసారు.హెచ్ఎంటి సంస్థ పరిస్థితులు, ఆర్డర్ల స్థితి, జీతభత్యాలు, పిఎఫ్ , గ్రాచ్యుటీ మరియు రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ అంశాలపై ఎంపీ పూర్తిగా వివరాలు తెలుసుకొని, త్వరలో ఇండస్ట్రీస్ మినిస్టర్ హెచ్.డి. కుమారస్వామి మరియు నీతి ఆయోగ్ కమిటీతో చర్చించి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అదే విధంగా, హెచ్ఎంటి స్థలాల కబ్జాలపై కూడా కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి సర్వే నిర్వహించి, 1964లో హెచ్ఎంటి కి కేటాయించిన 888 ఎకరాల భూమిని కబ్జాదారుల నుండి రక్షిస్తామని స్పష్టంగా తెలిపారు. అదనంగా, నవంబర్ 22, 23 తేదీలలో న్యూ ఢిల్లీ లో ఉన్నతాధికారులతో ఈ అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ పాట్రోన్ ఎం. రఘునందన్ రావు ఉన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎంటి కార్మికులు ు శ్రీ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, కె. మదన్న, జి. వివేక్, గిరిధర్, సుబ్బరాజు, మరియు బీజేపీ నాయకులు ు శ్రీ బక్క శంకర్ రెడ్డి, కేశవ్, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, భారత్ సింహ రెడ్డి, పత్తి సతీష్, రాజేష్ చారి, మనీష్ సరోజ్ తదితరులు పాల్గొన్నారు.



**అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో అంబర్పేట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో సదర్ సమ్మేళనం లో పాల్గొన్న బీజేవైఎం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, నాగరాజ్ యాదవ్, లడ్డు యాదవ్, బండ నవీన్, చిన్న యాదవ్, మధు యాదవ్, గంధం సాయి తదితరులు పాల్గొన్నారు. – అంబర్ పేట్, (వాయిస్ టూ డే)**

వాయిస్ టుడే
జనగళం - జనహితం

హైదరాబాద్
శుక్రవారం, 24 అక్టోబరు 2025




## అపసవ్య దిశలో (రాంగ్ రూట్లో) వాహనాలు నడపొద్దు

### రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు....

### ఉత్తర మండల ఏసిపి శంకర్ రాజ్....

సికింద్రాబాద్, అక్టోబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): రూల్స్ ను అతిక్రమిస్తూ అపసవ్య దిశలో (రాంగ్ రూట్) లో వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తరమండలి ఏసిపి జి శంకర్ రాజు తెలిపారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ పిఎస్ లిమిట్స్ లో స్పెషల్ డ్రైవ్ రాంగ్ రూట్, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా 149 సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు బుక్ చేశారు. పట్టుబడిన సెల్ఫోన్ డ్రైవింగ్ వ్యక్తులకు ఉత్తర మండల ఏసిపి శంకర్ రాజ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టుబడ్డ వారికి వారికి వ్యతిరేక దశలో వెళ్తే జరిగే ప్రమాదాలు, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరంగా తెలియజేశారు. తిరిగి రెండవసారి పట్టుబడి న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ వి. సర్దార్ నాయక్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ పిఎస్ తిరుమల్ గిరి, పి జాన్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తిరుమలగిరి, ఎస్ఐలు మారుతి, యుగంధర్ ఎస్సైలు రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో రాంగ్ సైడ్ వస్తూ పట్టుబడ్డ వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తూ కోర్టుకు హాజరపరిచి జరిమానా విధించడం జరిగింది.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం

### బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 23(వాయిస్ టుడే): నగరంలోని ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం కోసం గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ కుమార్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ డిప్యూటీ స్పీకర్ తో పాటు పద్మా దేవేందర్ రెడ్డితో పాటు పాల్గొని ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## వనస్థలిపురంలో 74వ ముత్తూట్ గోల్డ్ పాయింట్ బ్రాంచ్

2025:138 సంవత్సరాల చరిత్ర కలిగిన ముత్తూట్ పప్పచన్ గ్రూప్ ముత్తూట్ బ్లూ అని కూడా పిలుస్తారు యొక్క విలువైన హోల విభాగమైన ముత్తూట్ ఎక్సిమ్ (ప్రైవేట్) లిమిటెడ్ తన తాజా ముత్తూట్ గోల్డ్ పాయింట్ సెంటర్ను వనస్థలిపురంలో ప్రారంభించింది. ఈ సెంటర్ ప్లాట్ నెం. 72, ఫస్ట్ ఫ్లోర్, ఎస్బీఆర్ కాంప్లెక్స్, గేట్స్ కాలనీ, వాలెంటైన్స్ బేకరీ పైన, వనస్థలిపురం, హైదరాబాద్, తెలంగాణ–500070 వద్ద ఉంది. ఇది దేశవ్యాప్తంగా ముత్తూట్ గోల్డ్ పాయింట్ సెంటర్లలో 74వది, హైదరాబాద్లో 4వది, తెలంగాణలో 6వది వనస్థలిపురం కేంద్ర ప్రారంభం స్థానిక ప్రజల ఆర్థిక జీవితాల్లో కొత్త మార్పును తీసుకువస్తుంది. ప్రజలు తమ బంగారు ఆస్తులను సులభంగా లిక్విడేట్ చేసుకొని పారదర్శకమైన, విశ్వసనీయ సేవలను పొందగలరు. ముత్తూట్ ఎక్సిమ్ గోల్డ్ పాయింట్ సెంటర్లు వినియోగదారుల విశ్వాసం మరియు పారదర్శకతకు ప్రసిద్ధి. ఇక్కడ కస్టమర్లు తమ పాత లేదా వాడిన బంగారు నగలను సరైన అంచనా ధరకు విక్రయించవచ్చు. మొత్తం ప్రక్రియ వినియోగదారుల ముందే జరుగుతుంది. రూ.10,000 లోపు బంగారానికి తక్షణ నగదు చెల్లింపులు జరుగుతాయి, ఎక్కువ మొత్తాలు %ఎ%వీఎా, బీజుటీ% లేదా %ఎా%ా% ద్వారా సురక్షితంగా జమ చేయబడతాయి. ముత్తూట్ పప్పచన్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ఆ% ముత్తూట్ ఎక్సిమ్ మేనేజింగ్ డైరెక్టర్ థామస్ ముత్తూట్ మాట్లాడుతూ, హైదరాబాద్ ఉత్సాహభరిత ప్రాంతమైన వనస్థలిపురంలో మా గోల్డ్ పాయింట్ సెంటర్ ప్రారంభిస్తున్నందుకు మేము ఎంతో సంతోషంగా ఉన్నాం. ఈ ప్రారంభంతో తెలంగాణ ప్రజలకు బంగారం రీసైక్లింగ్ సేవలను సులభంగా విశ్వసనీయంగా పర్యావరణహితంగా అందించడం మా లక్ష%శీ% తెలిపారు

# పోరాటాలే సమస్యలకు పరిష్కార మార్గాలు

### ఎక్స్ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు....

### రిటైల్ హోల్సేల్ చేపల మార్కెట్లు ప్రభుత్వమే నిర్మాణం చేయాలి....

### తెలంగాణ మత్స్య కార్మికులు మత్స్య కార్మిక సంఘం....

### ఘనంగా టిఎంకె ఎంకేఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు....




సికింద్రాబాద్, అక్టోబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): గడిచిన 25 సంవత్సరాలుగా మత్స్యకారుల వృత్తి రక్షణ, ఉపాధి, జీవిత భద్రత కోసం తెలంగాణ మత్స్య కార్మికులు మత్స్య కార్మిక సంఘం అనేక రాజీలేని పోరాటాలు నిర్వహించిందని, పోరాటాలలో కొన్ని విజయాలు సాధించినప్పటికీ నేటి ప్రభుత్వాలు పాలకులు ప్రజా చైతన్యం ఉద్యమాలు పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకో గలుగుతాయని మత్స్యకారులకు ఎక్స్ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం 25 వసంతాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరెంకల నరసింహ లెల్లెల బాలకృష్ణ లు హాజరై మాట్లాడారు. నేటి పాలకవర్గాలు సంక్షేమ పథకాల పేరుతో నిరుపేద మత్స్యకారులకు, వృత్తి దారులకు ఎంగిలి మెతుకులు విసురుతూ కోటానుకోట్ల రూపాయలు తెగ బలిసిన కోటీశ్వరు లకు అనేక రాయితీలు రుణాలు సబ్సిడీలు ఇస్తున్నారని విమర్శించారు. జల వనరులపై పూర్తి హక్కులు, ప్రతి గ్రామ మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాల్లో రిటైల్ హోల్సేల్ చేపల మార్కెట్లు ప్రభుత్వమే నిర్మాణం చేసి ప్రజలకు పోషక విలువలు కలిగిన చేపల ఆహారాన్ని అందించాలని సూచించారు. తద్వారా మత్స్యకారులకు ఆర్థిక ఆదాయాన్ని పెంచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ%శీ% వచ్చే బడ్జెట్ లో 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ప్రతీ మత్స్య సొసైటీ బ్యాంకు అకౌంట్లలో 10 లక్షల రూపాయల నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. నాటి నుండి నేటి వరకు దేశ, రాష్ట్రంలోని అనేక పరిణామాలను,ఘటనలను ఎదుర్కొంటూ సంఘం ముందుకు సాగుతుందని, టిఎంకె ఎంకేఎస్ సంఘం 2001 అక్టోబర్ 21 హైద్రాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి రాష్ట్రంలో 16 జిల్లాల నుండి 650 మంది ప్రతినిధుల సమక్షంలో సంఘం ఆవిర్భవించిందనీ తెలియజేశారు. మత్స్యకారుల జీవిత భద్రత,ఇన్సూరెన్స్,ఎక్స్ గ్రేశీయ పెంపుదల కోసం జలవనరులపై పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉండే విదంగా చట్టాలు చేయించడం, ఉచిత చేప పిల్లల పంపిణీ, చెరువులు, కుంటలు కబ్జాలు, కాలుష్యాలకు గురికాకుండా, మత్స్య మహిళలకు సొసైటీలు, ఋణాలు, మత్స్యకారు లకు మోటార్ సైకిళ్ళు, నాలుగు చక్రాల వాహనాలు ఇవ్వాలని, మత్స్య సంపదకు గిట్టుబాటు ధర, మార్కెట్ వసతి పోరాడి సాధించే దాంట్లో, విజయం సాధించడంలో సంఘం కీలకమైన పాత్ర పోషించిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గంగవరం,సోంపేట,కాకరపల్లి, కృష్ణపట్నం పోరాటం, విజయవాడ మహంతి, నెల్లూరు పెద్ద చేపల మార్కెట్, హైద్రాబాద్ జిల్లా మత్స్యసహకార ఫెడరేషన్ ఏర్పాటు పాలకుల ద్వారా పోరాడి సాదించే దాంట్లో అనేక రాజీలేని ఉద్యమాలను సంఘం నిర్వహించిందన్నారు. ఈ 25 వసంతాల వేడుకలను పురస్కరించుకొని మత్స్య రంగంలోని 25 మంది ప్రముఖులను సత్కరించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆర్టిస్టు బైరి రఘురాం, అనేక దేశాలలో ప్రశంసలు అందుకున్న కార్టూనిస్టు జెవి వెంకటేష్, ప్రముఖ సింగర్ గుర్రం సదానంద్, పాటల గోపి, తులసింగారి నరసింహ, ఆర్ సైదులు, మత్స్యకారుల సంఘం రాష్ట్ర నాయకులు కొప్పు పద్మ గాండ్ల అమరావతి బొంది నర్సింగరావు, బక్కి బాలమణి, సిద్దేశ్వర్ గోరింకల నరసింహ, లెల్లెల బాలకృష్ణ గణేష్ వెంకన్న,

చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు చెరుపల్లి సీతారాములు ఎంవి రమణ పి ఆశయ్య కూరపాటి రమేష్ తదితరులను సత్కరించారు.



కార్తీక మాసం పర్వదినాల సందర్భంగా చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి.

## బీజేవైఎం జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్ అరెస్ట్

కూకట్పల్లి, అక్టోబర్ 23(వాయిస్ టుడే): హైదరాబాద్ పోచారం వద్ద గోరక్షకుడు సోనుపై ఎంఐఎం గుండాలు జరిపిన కాల్పులకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు లకిడికాపూల్ లో ధర్నాకు పిలుపు మేరకు ధర్నాలో డిజిపి ఆఫీస్ ముట్టడి చేయడంలో భాగంగా బిజెపి మరియు బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేసి అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు అరెస్ట్ అయిన వారిలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, డివిజన్ మాజీ అధ్యక్షులు పిట్ల మనోహర్, సీనియర్ నాయకులు సిహెచ్ నర్సింగరావు ముదిరాజు, ప్రశాంత్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో కనీస వేతనం 26 వేలుగా అమలు చేయాలి

### ఓయూ రిజిస్ట్రార్, చీఫ్ వార్డెన్లకు వినతిపత్రం....

### ఓయూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి. మహేందర్....



సికింద్రాబాద్, అక్టోబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ లో గత 30 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు గా అమలు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టీ మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓయూ రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి, చీఫ్ వార్డెన్ జి. శ్రీనివాస్ రావు కి యూనియన్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ లో కార్మికులు దాదాపుగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనం అమలు చెయ్యకపోవడం బాధాకరమని, వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీసం జీతాలు పెంచమని పలుమార్లు కోరినా పెంచటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సిగ్ కార్మికులు దాదాపు 3 సంవత్సరాల నుండి జీతాలు పెంచకపోవటం బాధాకరమన్నారు. జీతాలు పెరగకపోవడం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. రోజురోజుకి నిత్యావసర సరకుల ధరలు పెరుగుతుంటే, దానికి అనుగుణంగా జీతాలు పెరగాలన్నారు. అలా పెరగకపోవడం వల్ల కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయనీ, కుటుంబాలను పోషించుకోవటం బారంగా మారుతుందన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలనీ డిమాండ్ చేశారు. అధికారులు సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్స్ తో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హమి ఇచ్చారన్నారు. జీతాలు పెంచలేని లేని పక్షంలో కార్మికులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

# లక్షలాది మందితో నవంబర్ 1న ఛలో హైదరాబాద్

### దళితుల ఆత్మగౌరవ ర్యాలీ...

### ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజ వెంకట్ స్వామి మాదిగ....




సికింద్రాబాద్, అక్టోబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): చీఫ్ జస్టిస్ పై దాడిని నిరసిస్తూ, న్యాయాన్ని కోరుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పార్సిగుట్ట లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎమ్మెస్పి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరసింహారావు మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ హాజరై మాట్లాడారు. భారతదేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరగడమంటే భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని, ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు ఈ దాడి కనిపించలేదా ప్రశ్నించారు. గవాయ్ పై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. సంఘటన జరిగి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని వాపోయారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలనీ, నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలనీ డిమాండ్ చేశారు. ఘటన పై సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జితో విచారణ జరిపించాలని, దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రేపటి నుండి హైదరాబాద్ జిల్లా 15 నియోజకవర్గాల వారిగా డివిజన్, బస్తి లలో సదస్సులు నిర్వహించి నవంబర్ 1న లక్షల మందితో ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డబ్బు మల్లికార్జున్ మాదిగ, కొండపల్లి శివ మాదిగ, గజ్జల రాజశేఖర్ మాదిగ, రుప్పరం వేణు మాదిగ, కండెరాం మాదిగ, దావా శివప్రసాద్ మాదిగ, నరసింహారావు మాదిగ, నర్వదాస్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్‌లో ప్రచారం..!

మేడిపల్లి, (వాయిస్ టుడే న్యూస్) అక్టోబర్ 23 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ ప్రచారంలో మాజీమంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,ఘట్కేసర్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,కిరణ్ నాయక్,వారికల శ్రీనివాస్, సాయి, లోకేష్, తదితరులు కలిసి పాల్గొని కారుగుర్తు కి ఓటు వేసి మాగంటి సునితమ్మను గెలిపించాలని అభ్యర్థించారు.



# నాణ్యతపై రైతులు దృష్టి సారించాలి

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్,అక్టోబర్ 23(వాయిస్ టుడే): పంట దిగుబడిపైననే కాకుండా వాటి నాణ్యత విషయంలోనూ రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట, కొత్తపల్లి, మక్తపల్లి, పర్లపల్లి, మొగిలిపాలెం, పోలంపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కళ్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందు వాటిని ఎండలో ఆరబెట్టాలని,తేమ లేకుండా చూసుకోవాలన్నారు.నాణ్యత విషయంలో అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులను వేయడం జరుగుతుందన్నారు.రైతులకు మేలు చేకూర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మద్దతు ధర పెంచిందని ఆయన గుర్తు చేసారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 అదనంగా బోనస్ అందిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన నిర్వాహకులను కోరారు.

# వివేకానంద కళాశాలలో అద్వయ 2025 పేరిట ఘనంగా స్వాగత ఉత్సవ వేడుకలు



కరీంనగర్,అక్టోబర్ 23(వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నేడు మొదటి సంవత్సరం విద్యార్థులకు అద్వయ 2025 పేరిట స్వాగత ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే నిర్దిష్ట లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సరైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండి మారుతున్న కాలానికి అనుగుణంగా జీవన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల కరస్పాండెంట్ వి.ఆగం రావు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు ఎన్ సి సి,ఎన్ఎస్ఎస్ క్రీడారంగంలో చురుకుగా పాల్గొంటూ దేశ సేవ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డిగ్రీ ప్రధమ ద్వితీయ తృతీయ సంవత్సరం పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆహుతులను అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ అకాడమిక్ కోఆర్డినేటర్ బి .సంపత్ కుమార్, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. గోపి కృష్ణ,డాక్టర్ అబ్దుల్ సలీం అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్

కరీంనగర్ రూరల్,అక్టోబర్ 23 (వాయిస్ టుడే): కొత్తపల్లి హవేలీ లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. కొత్తపల్లిలో మొత్తం 181 ఇళ్లు మంజూరు కాగా15 ఇళ్లకు నరేందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మిగిలిపోయిన అర్హులకు కూడా మంజూరు చేస్తామని స్థానిక నాయకులు వెంటనే మిగిలిపోయిన లబ్ధిదారుల జాబితా తయారు చేసి సంభందిత పత్రాలు ఇవ్వాలని సూచించారు.అర్హులైన చివరి లబ్ధిదారుని వరకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్,వార్డ్ ఆఫీసర్లు,అబ్దుల్ అలీ, నర్సయ్య,గడ్డం శ్రీనివాస్,దుబ్బసి కుమార్,చిల్క హనుమత్ రెడ్డి,ఎర్రం కనకరెడ్డి,యస్వాడా రాజు,జేరిపోతుల వాసు, కుతటి శ్రీనివాస్,చింతల శ్రీనివాస్ రెడ్డి,బూసా వీరు,గున్నాల రమేష్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ బిజెపి శ్రేణుల ఆందోళన

**రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**రాష్ట్రంలో గన్ కల్చర్ ను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ప్రోత్సహిస్తుంది.**

**కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారింది.**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**





కరీంనగర్,అక్టోబర్ 23(వాయిస్ టుడే): గోరక్షకుడు సోను (ప్రశాంత్ )పై ఎంఐఎం దుండగులు తుపాకీతో జరిపిన కాల్పులను నిరసిస్తూ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అక్రమ అరెస్టును ఖండిస్తూ కరీంనగర్ బిజెపి శ్రేణులు తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో గన్ కల్చర్ ను ప్రోత్సహిస్తుందన్నారు. రౌడీ షీటర్లకు లైసెన్స్ ఇచ్చి , గుండాయిజంను ప్రోత్సహించే దిశలో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కళ్ళముందే కనిపిస్తుందన్నారు.ముఖ్యంగా గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోనుపై ఎంఐఎం గుండాలు తుపాకీతో కాల్పులు జరపడంపై ఆయన తీవ్రంగా ఫైర్ అయ్యారు.గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న కార్యకర్తపై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై, హిందువుల మనోభావాలపై దాడిగా పరిగణిస్తున్నామన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎంఐఎం గుండాల అరాచకాలు, అక్రమ గో మాంసం రవాణా, మాఫియా దౌర్జన్యాలు పెరిగిపోయయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆయన ఘాటుగా విమర్శించారు. చట్టాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేరస్తులను కాపాడుతుందని,అందుకే గుండాలు రెచ్చి పోతున్నారన్నారు. గోరక్షకుడు పై కాల్పులు చేసిన వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అని తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తుందని ఆయన మండిపడ్డారు. ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ స్నేహానికి ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అండదండలతో ఎంఐఎం గుండాలు రెచ్చిపోతున్నారని, గోరక్షకులపై కాల్పులకు కూడా తెగబడుతున్నారన్నారు. గోరక్షకుడిపై కాల్పులు జరపడం సంచలన విషయమైతే ,ఎంఐఎం దుండగులకు ప్రభుత్వం వంతపాడే పరిస్థితుల్లో ఉండడం దుర్మార్గమన్నారు. గోరక్షకుడుపై కాల్పులు జరిపిన దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే గోరక్షకుడు సోను పై కాల్పులు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర డిజిపిని కలవడానికి వెళ్లిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిలపు రమేష్ ,సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు ,కొట్టే మురలీకృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి ,దండు కొమురయ్య ,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్ ,అనుప్,లెక్కల వేణుగోపాల్, మహిళా నాయకురాలు మామిడి చైతన్య ,గాజుల స్వప్న, నాయకులు లడ్డు ముందడ,రాజు, సురేష్,వాసు లతో పాటు కరీంనగర్ పట్టణ జోన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# హెచ్‌పీఎస్ విద్యార్థులకు అవార్డుల పంట

## 26 నాట్య మయూరి, 16 సంగీత సరస్వతి అవార్డులు

## అభినందించిన ప్రిన్సిపాల్ సరితారెడ్డి

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వరంగల్‌లోని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు అవార్డుల పంట వరించింది. గత శనివారం హైదరాబాదు రవీంద్రభారతిలో నృత్యాలయ నాట్యకళ వెల్ఫేర్ సొసైటీ మరియు సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా సంగీతం మరియు నాట్యకళ ఉత్సవం 2025 లో భాగంగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, వరంగల్ కి చెందిన విద్యార్థులు విజయం సాధించారు. నాట్య విభాగంలో 26మంది విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరచి నాట్య మయూరి అవార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అలాగే సంగీతం విభాగంలో గాత్రానికి సంబంధించిన 16మంది విద్యార్థులు సంగీత సరస్వతి అవార్డులు స్వీకరించారు. ఈ అవార్డులను తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగుల నరసింహ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు, అలాగే గురువులు శివ కుమార్, కామ్నా మిశ్రాలకు అభినందనలు తెలిపారు.



# జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి టిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం

## బీఆర్ఎస్ పార్టీ సానుభూతిపై ఆధారపడి ఉంది

## ఎన్నికల ప్రచారంలో కుడా చైర్మన్ ఇనగాల

హనుమకొండ, వాయిస్ టుడే: పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి అన్యాయమే చేసింది తప్ప అభివృద్ధి చేయలేదని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాజీవ్ నగర్ లో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి రాజీవ్ నగర్, రత్నదీప్ కాలనీలలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు లతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కాలనీ వాసులతో ముచ్చట్టిస్తూ గత బీఆర్ఎస్ పార్టీ కేవలం సానుభూతిపై ఆధారపడి ఉందని అన్నారు. సానుభూతితో ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలనే ఆలోచనలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ,జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరిగిన అన్యాయంపై మాట్లాడే ధైర్యం లేదన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్,తెలంగాణ రాష్ట్ర పాడి అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్,డివిజన్ పరిధిలోని వివిధ బూత్ లకు చెందిన సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో టీఆర్‌పీ ముఖ్య నాయకుల సమావేశం

## రెండు రోజుల్లో జిల్లా స్థాయి కమిటీల ప్రకటన

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్

కరీంనగర్,అక్టోబర్ 23(వాయిస్ టుడే): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టీఆర్‌పీ) ముఖ్య నాయకుల సమావేశం కరీంనగర్ లోని ఐబిఏ గార్డెన్ లో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల్ పాషా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ని ఘన స్వాగతం పాలికారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్‌పీ బలమే తెలంగాణ భవిష్యత్తు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పునాదులను మరింత పటిష్టం చేయడం మన అందరి బాధ్యతని పిలుపునిచ్చారు. జిల్లాల వారీగా నియోజకవర్గ, మండల,గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతంపై విస్తృత చర్చ జరిగింది. జిల్లా స్థాయిలో క్రియాశీలకంగా పని చేసేందుకు ఆసక్తి చూపిన నాయకుల అభిప్రాయాలను రాష్ట్ర నాయకత్వం ప్రత్యక్షంగా సేకరించింది.రాష్ట్ర కార్యవర్గం చర్చించి రెండు రోజుల్లో జిల్లాల కన్వీనర్లు,కో–కన్వీనర్ల నియామకాలను ప్రకటించనున్నట్లు మాదం రజిని కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఉత్సాహభరితంగా పార్టీ బలపరచడంపై తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ సమావేశం టీఆర్‌పీ శక్తి, ఐక్యత,స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, పార్టీ విస్తరణకు నూతన దిశను చూపిందని నాయకులు పేర్కొన్నారు.

# ఆరోగ్య సమస్యలతో వృద్ధురాలు ఆత్మహత్య

బోయినపల్లి ( వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 23: మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల నర్సమ్మ వయసు 65 సం.లు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం ఉదయం 10గం.ల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లరు. గురువారం విలాసాగర్ చెరువులో మహిళా మృతదేహం తేలియాడుతూ స్థానికులకు కనిపించగా సమాచారం అందుకున్న పోలీసులు చెరువు దగ్గరికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశారు. ఆమె ఆరోగ్య సమస్యల కారణంగా మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు అమె కొడుకు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమాకాంత్ తేలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శుక్రవారం, 24 అక్టోబరు 2025



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 23 : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. మండలంలోని తడగొండ,బోయినపల్లి, మాట్లపేట ,విలాసాగర్ కొదురుపాక , మానువాడ పిఎసిఎస్ ఆధ్వర్యంలో, కోరెం లో.ఐకెపి ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు .చివరి వడ్ల గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు.రైతుల కు సన్న వడ్లకు బోనస్ తో పాటు మద్దతు ధర ఇస్తుందని తెలిపారు .రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారులకు విక్రయించకుండా నేరుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో టార్పాలిన్ కవర్స్, మ్యాచర్ మిషన్, విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మధుగంటి సురేందర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్,సెస్ డైరెక్టర్ కొట్ట పల్లి సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు,ఏనుగుల కనకయ్య, సంబ లక్ష్మి రాజం,సువీన్ యాదవ్, తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో చదివిన వైద్య విద్యార్థికి డాక్టర్ బిర్ అంబెడ్కర్ గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

బోయినపల్లి, ( వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 23 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విలాసాగర్‌లో 10వ తరగతి వరకు చదివి ప్రస్తుతం నీట్(పిజీ)ఎంట్రన్స్-2025 పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 2136 సాధించినందుకు గాను ముదుగంటి సాయి దినేష్ రెడ్డి ని అంబెడ్కర్ గ్లోబల్ మిషన్ ప్రిన్సిపుల్ మిషన్-ముంబాయి సంస్థ సెక్రటరీ వి.ఎం ఆదిశేష్ సూర్యదేవ్, సుంకపాక చక్రవర్తి ఆధ్వర్యంలో విలాసాగర్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మన పాఠశాలలో చదివి నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించాడు. విద్యార్థులందరు సాయి దినేష్ ను ప్రేరణగా తీసుకోని మంచి స్థాయికి ఎదగాలని సూచిస్తూ వారి తల్లిదండ్రులను అభినందించారు. తదుపరి సుంకపాక చక్రవర్తి మాట్లాడుతూ దినేష్ రెడ్డి చాలా సామాన్య కుటుంబంలో పుట్టి వారి తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహంతో నేడు డాక్టర్ గా నీట్ లో ఆల్ ఇండియా 2136 ర్యాంక్ సాధించడం చాలా గర్వంగా ఉంది ఇంతటి గొప్ప స్థాయిలో వెళ్ళడానికి కృషి చేస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.సన్మాన గ్రహీత సాయి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఈస్థాయికి రావడానికి చిన్ననాటి నుండి నేటి వరకు అక్షరమాలను అందించిన ప్రతి గురువుకు, నా తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను. విరందరి ప్రోత్సాహం వలనే ఇంతటి ర్యాంక్ సాధించాను. నా విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు నాలాగే ఈ పాఠశాలలో చదివే వారు కూడా మంచి స్థాయిలో ఉండాలని సూచించారు. పాఠశాల చైర్మన్ సుజాత మాట్లాడుతూ ఈ విజయం గ్రామానికే గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి దినేష్ రెడ్డి తల్లిదండ్రులు సుజాత-శ్రీనివాస్ రెడ్డి, గ్రామపెద్దలు, పేరెంట్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విత్తనోత్పత్తి క్షేత్రాలు క్షేత్ర సందర్శన ..

బోయినపల్లి ( వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 23: నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే నినాదంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రంలోని ప్రతి గ్రామములో ముగ్గురు రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ శాఖ ద్వారా ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలములోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలు (WGL 915 WGL 44) మీద క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా వానాకాలంలో రైతులకు పంపిణీ చేసిన నాణ్యమైన వరి విత్తనాలను పండిస్తున్న రైతుల నుండి ఆయా గ్రామాలలోని మిగతా రైతులందరూ కూడా ఈ విత్తనాన్ని తీసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. తదుపరి నాణ్యమైన విత్తన సాగు చేస్తున్న రైతులు అనుభవాలను తెలియపరుస్తూ, రాబోవు కాలంలో ఇతర రైతులకు కూడా వాళ్ళు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తదుపరి విత్తనోత్పత్తి క్షేత్రాలను చిరు సంచి దశలో ఉన్న వరి వంగడాల క్షేత్రాలను శాస్త్రవేత్తలు అధికారుల బృందం పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. కె. మదన్ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రణీత రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,అక్టోబర్ 23 (వాయిస్ టుడే):డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా మహిళలకు,కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే రంగోలీ పోటీలు నిర్వహించారు.కరీంనగర్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన ఈ రంగోలీ పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిపరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి,వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు,అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు.మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత,నర్సింగరాణి, సుగుణ,శ్రీలత,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, ఎన్ఎంబిఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి,మర్రి రాజేందర్ పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**రైతు క్షేమమే ప్రభుత్వ లక్షం : ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**

రామడుగు, అక్టోబర్ 23 (వాయిస్ టుడే):రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. రామడుగు మండలం వెదిర రైతు వేదిక ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ-టీ సెర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకం రూ.2389,సాధారణ రకం ధాన్యానికి రూ.2369 అందిస్తుందని రైతులు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకాలకు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని పేర్కొన్నారు.రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు,ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు తదితర వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు.సన్న రకం వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 ను బోనస్ గా ఇస్తుందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వృద్ధుల మరియు వికలాంగుల ఆశ్రమం, స్వాదార్ హూమ్ ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

కరీంనగర్,అక్టోబర్ 23 (వాయిస్ టుడే):జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము,స్వాదార్ హూమ్ ను సందర్శించారు,వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు మరియు వికలాంగులతో కలిసి ముచ్చటించారు.విద్యార్థి దశలోఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని విద్యార్థి దశలో ఎటువంటి చెడు అలవాటులకు లోనై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. చిన్నతనం నుండి చదువుపై ఆసక్తి కనపరచాలని ఇతర అలవాట్లకు లోను కావద్దని తెలియజేశారు.ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో మరియు స్వాధార్ హూమ్ లో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మరియు వృద్ధాశ్రమము,స్వాధార్ హూం సిబ్బంది పాల్గొన్నారు.

## వెలిచాలలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



వెలిచాల,అక్టోబర్ 23(వాయిస్ టుడే): సుడా నిధులు 20 లక్షలతో జగిత్యాల మెయిన్ రోడ్డు వైపు నుండి వెలిచాల గ్రామం వరకు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి వాటిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు సుడా నిధులు చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ ఛైర్మన్ ప్రఫుల్ దేశాయ్ లతో చర్చించి మంజూరు చేపిస్తున్నామని రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గానికి సుడా పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు సుడా నిధులు కేటాయించాలని సూచించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అవసరమైన చోట అదేవిధంగా మంత్రుల మరియు ఎమ్మెల్యేల సూచనల మేరకు తప్పకుండా అభివృద్ధి నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీర్ల వెంకటేశ్వర్ రావు,జవాజీ హరీష్,వీర్ల నర్సింగ రావు,కాడే శంకర్, డిఈ రాజేందర్ ప్రసాద్,ఏఈ సతీష్ పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ఏమ్మెల్సీ కొండ మురళీధర్ రావు జన్మదిన వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 23 : మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు 20వ డివిజన్ లోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో అయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ సిటీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తోట హరీష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి గిరి గిరి పుష్ప, వరంగల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి, అలాగే 21,19,41 డివిజన్ అధ్యక్షులు కొమ్ముల సందీప్, దాసరి రాజేష్, మంద సన్నీ, కొండ వీరాభిమాని పోలేపాక యేసు, 19వ డివిజన్ అధ్యక్షురాలు రాజమణి పాల్గొని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, కంపస్తులు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు కొండ మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుడు అయన కు శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగోతు మురళి, సిరిమల చెన్నమలు, కూచన రవి,ఇనుగాల బాబు, కటుకూరి అన్వేష్, ఎం డి అఫ్జల్, కొమ్ముల ప్రదీప్, వెంకన్న,మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

**పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**

**42వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్ ల పంపిణీ.**



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 23 : బడుగు బలహీన వర్గాల నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినన్ని పురస్కరించుకొని 42,డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అయన కు తన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రంగసాయిపేటలోని బొడ్రాయి (నెహ్రూ సెంటర్) వద్ద కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, సీనియర్ నాయకురాలు మంతెన సునీత, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేకు ను కట్ చేసి పండ్ల పంపిణీ చేసినారు. అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో 42 వడివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు గోపాల నవీన్ రాజ్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పార్టీ నాయకులతో కలిసి వారికీ బెడ్ షీట్లను పంపిణీ చేసినారు. ఈ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొలుగొడ్డు అనిల్,అవునూరి కుమార్,కర్ర కుమార్,జినుక రమేష్,మజ్జిగ తిరుమల్, పాలకుర్తి సుమన్, వనం వేణు,శంకేసి అనిల్, విలాసాగరం శ్రీనివాస్, సయ్యద్ బషీర్, పోషాల మల్లికార్జున్, వలుపదాసు కృష్ణ,కంచ మల్లయ్య,పాల రంజిత్, ఉప్పునూతల శివ, చిట్ల హేమలత, గుండు శ్రీనివాస్,కానుగంటి సహదేవరావు, తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు డబుల్ బెడ్రూంలు మంజూరు చేయాలి

తొర్రూరు, అక్టోబర్ 23 వాయిస్ టుడే : తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని చర్లపాలెం రోడ్ లో నిర్మించిన డబల్ బెడ్ రూం లను సందర్శించిన హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్ టీం సభ్యులతో కలిసి డబుల్ బెడ్ రూములను పరిశీలన చేసి , వారు గత కొద్దిరోజుల నుంచి చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి. రాష్ట్ర మంత్రివర్యులు. స్పందించి స్థానిక శాసన సభ్యురాలు ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అర్హులకు నిరుపేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు అర్హులకు ప్రభుత్వ ఉద్యోగం లేని కుటుంబాలకు మాత్రమే డబల్ బెడ్రూంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిరోజుల నుంచి నిరంతర ప్రక్రియగా రాత్రింపగలు కష్టపడుతూ మహిళలు చేస్తున్న పోరాటానికి నిస్వార్ధంగా అర్హులకు గుర్తించి స్థానిక అధికారుల సమక్షంలో ఎలాంటి వివక్షత లేకుండా కులమత బేధం లేకుండా పార్టీలకతీతంగా కేటాయించాలని హ్యూమన్ రైట్స్ కమిటీ ద్వారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి రాజకుమార్, గంధం లాలయ్య, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గార వీరస్వామి, వరంగల్ జిల్లావేణు, నెల్లికుదురు మండలం శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.




## కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

తొర్రూరు, అక్టోబర్ 23 వాయిస్ టుడే : కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని హైదరాబాద్ లెప్రసీ క్లినిక్, ట్రైనింగ్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సుజాత తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ నల్లకుంటలోని ప్రభుత్వ హైదరాబాద్ లెప్రసీ క్లినిక్, ట్రైనింగ్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సుజాత, జూనియర్ మెడికల్ ఆఫీసర్ సుష్మ లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ.. కుష్టువ్యాధి ప్రాణాంతకం కాకపోయినా అంగవైకల్యానికి దారి తీస్తుందని, ముందుగానే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా అరికట్టడం సులువు అవుతుందన్నారు. కుష్టు వ్యాధి అరికట్టడం చాలా సులువుగా మారినా వ్యాధిగ్రస్తులపై ప్రజల్లో, కుటుంబ సభ్యుల్లో వారిపై చిన్నచూపు కనిపిస్తుందన్నారు. లెప్రసీ వ్యాధిని ఎండిటి ద్వారా నివారించవచ్చున్నారం వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందనాదేవి, వైద్యులు డాక్టర్ మీరాజ్,డాక్టర్ మానస, సిహెచ్ఓ కుసుమ విద్యాసాగర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి,పిడిఎంఓ,ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన సేవలందించాలి

తొర్రూరు, అక్టోబర్ 23 వాయిస్ టుడే :చిన్నారులు,బాలింతలు, గర్భిణీలకు అంగన్వాడీ సెంటర్లలో మెరుగైన సేవలు అందించాలని సిడిపిఓ కె.కమలాదేవి అన్నారు. ఐసిడిఎస్ తొర్రూరు ప్రాజెక్టు మాటేడు సెక్టార్ పరిధిలోని కిష్టాపురం,మాటేడు,పోలేపల్లి గ్రామాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం రికార్డులు,వంటలు,కోడి గుడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా,పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు,వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి,పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు,పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు.సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణుల్లో రక్త హీనత, బలహీనంగా ఉండి పుట్టబోయే బిడ్డలు అనారోగ్యంగా ఉంటున్నారన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పోషకహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ పైనుండి దూకి యువకుడి ఆత్మహత్య

**మృతుడు గుమ్మడి బాబు, మృతికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గుమ్మడి బాబు అనే యువకుడు తమ ఇంటి సమీపంలో ఉన్న సెల్ టవర్ పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతికి భార్య, ఇద్దరి పిల్లలు ఉన్నారు..బాబు ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు.మృతిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. యువకుడు బాబు మృతితో అతని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కళ్ల ముందు జరిగిన ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ?ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలుస్తాయని పోలీసులు పేర్కొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు, సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయంత్రం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. రాజన్న దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.













## న్యాయవాదిపై దాడి.. కోర్టు విధులు బహిష్కరించి నిరసనబీ వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 23 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సీనియర్ న్యాయవాది వరద మారుతి పై ఈనెల 17న జరిగిన దాడిని ఖండిస్తూ, గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి, నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నిందితుల తరపున న్యాయవాదులు వకాలత్ దాఖలు చెయ్యరాదని, నిందితులను కఠినంగా శిక్ష విధించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, పాల్గొన్నారు.





## రాజన్న ఆలయంలో కలెక్టర్ పూజలు

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 23 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.





## విద్యార్థినులు ఉన్నత స్థాయికి ఎదగాలి




తొర్రూరు, అక్టోబర్ 23 వాయిస్ టుడే : విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఉన్న స్నేహ నివాస ఆశ్రమంలో విద్యార్థినీలకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, నోట్ బుక్స్ లు,సానిటరీ నాప్కిన్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు సేవా తరుణి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఆశ్రమంలో చదువుకుంటున్న చిన్నారులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. సేవా తరుణి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## నడిరోడ్డు పై ఇసుక కంకర కుప్పలు యువకుడికి గాయాలు

**పట్టించుకొని గ్రామపంచాయతీ కార్యదర్శి,**

**సాయంత్రం వేళల్లో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు,**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇసుక కంకర కుప్పలు వాహనాల కరంగా వాహనదారులు వాహనాలు నడపాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని నడుపుతున్నారు. మండల కేంద్రంలో రోడ్డుపై రెండు వాహనాలు ఎదురుపడితే దారి ఇవ్వాలంటే వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు ఈరోజు ఉదయం ఓ యువకుడు ముందు వస్తున్నా వాహనానికి దారి ఇవ్వబోయి ప్రమాదానికి గురై స్వల్ప గాయలతో బయట పడ్డాడు.ఇదే ప్రదేశంలో వైన్స్ ఉండటంతో సాయంత్రం వేళల్లో అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామ పంచాయతీ చౌరస్తా వరకు భయం గుప్పెట్లో వాహనాలు నడుపుతున్నారు. వాహన దారులు. ఇప్పటికైనా ఇండ్ల నిర్మాణ దారులు ఇసుక,కంకర కుప్పలు నడిరోడ్డుపై కాకుండా దారి విడిచిపోచేలాగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు,గ్రామ ప్రత్యేక అధికారి, ట్రాఫిక్ కు ఇబ్బందిగా ఉన్న వాటిని తొలిగించేలా పోలీస్లు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి**

**బోడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 23: గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పుష్పగుచ్చం అందించి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.బోడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,టేకులపల్లి సీఐ సత్యనారాయణ,ఎస్సై శ్రీనివాసరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# గో రక్షకుడు ప్రశాంత్ పై జరిగిన కాల్పులకు, బిజెపి నాయకుల అరెస్ట్‌కు నిరసన

## బీజేపీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన

### దుమాల శ్రీకాంత్



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 23 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దీపావళి తరువాత గో రక్షకుడైన ప్రశాంత్ పై జరిగిన కాల్పులు హిందూ సమాజ హృదయాన్ని చీల్చిన ఘటన. ఆ అమానుష చర్యపై బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది.ఈ నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు నేతృత్వంలో శాంతియుతంగా జరుగుతున్న ర్యాలీని అడ్డుకుని, ఆయనతో పాటు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం . ప్రజాస్వామ్య విలువలను తునాతునకలు చేసిన ఘటన గా బీజేపీ సిరిసిల్ల పట్టణ శాఖ తీవ్రంగా ఖండించింది. అని దుమాల శ్రీకాంత్ .బీజేపీ పట్టణ అధ్యక్షులు, ఘాటుగా స్పందిస్తూ అన్నారు . రాష్ట్రంలో హిందువుల పై దాడులు జరుగుతున్నాయి. గో రక్షకులను కాల్చేస్తున్నారు..కానీ ఈ ప్రభుత్వం మాత్రం నోరు మూసుకుని చూస్తోంది. ఇది ప్రజాస్వామ్యం కాదు ు ఇది 'అణచివేత రాజ్యం. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ప్రజల న్యాయం కోసం శాంతియుతంగా ర్యాలీ చేయగా, ఆయన ను అరెస్టు చేయడం అంటే హిందూ సమాజాన్ని భయపెట్టే ప్రయత్నం. కానీ గుర్తుంచుకోండి. హిందువును భయపెట్టడం అసాధ్యం. ఈ రోజుల్లో గోవును రక్షించే వాడిని కాల్చేస్తున్నారు, కానీ గోవును కత్తి పెట్టే వాడికి ప్రభుత్వం గార్డులు ఇస్తోంది. ఇది ఎటువంటి ధర్మం.భారతీయ జనతా పార్టీ భయపడే పార్టీ కాదు. హిందుత్వాన్ని అవమానించే ప్రతి ప్రయత్నానికి రోడ్డుమీదే సమాధానం చెబుతాం.హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రతి కుట్రను బీజేపీ జాతీయ స్థాయిలో బట్టబయలు చేస్తుంది.

సిరిసిల్ల నుంచి హిందూ స్వాభిమాన జ్వాల మళ్లీ వెలుగుతుంది. కాషాయ పతాకం ఎగరడం పాపం కాదు, గర్వం. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉన్నట్టా లేనట్టా ఈ గవర్నమెంట్లో గన్ కల్చర్ మొదలైంది.. అని వాక్యాణించారు. నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడెపు రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ , గూడూరి భాస్కర్, మహిళా మోర్చా నాయకురాలు వేముల వైశాలి , శ్రీహరి అంకారపు రాజు శ్రీధర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీహరి అంకారపు రాజు శ్రీధర్మెరుగు శ్రీనివాస్, నరేష్, భాగయ్య, పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, సూరం వినయ్, కోడం రవి, విష్ణు, దేవరాజు, శేఖర్, గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు

### గంజాయి కేసులతో సంభందం ఉన్న వ్యక్తులకు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో డిఎస్పీ రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 23 : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అదేశాల మేరకు చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి కేసులతో సంభంధం ఉన్న వ్యక్తులకు గురువారం తన కార్యాలయంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి కేసులలో సస్పెక్ట్ షీట్స్ తెరవబడి ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా పెట్టడం జరిగిందని అన్నారు.గతంలో గంజాయి అక్రమ రవాణా,విక్రయం,సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రవర్తన మార్చుకోని వ్యక్తులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కష్టపడి సంపాదించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా గడపాలని సూచించారు.డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించడంలో పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం అందించి భాద్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన ఆల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ




సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-23 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలంలోని ఆల్ఫోర్స్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి వినీశ్ రావు, మహారాష్ట్ర రాష్ట్రంలోని శిరిడి నగరంలో ఇటీవల జరిగిన ఇరవై ఎనిమిదవ జాతీయ స్థాయి సబ్ జూనియర్ టగ్ ఆఫ్ వార్ పోటీలలో పాల్గొనడం గర్వకారణం ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వి నరేందర్ రెడ్డి విద్యార్థిని అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి జాతీయ స్థాయికి ఎదుగుతున్న విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో పాఠశాలకు గర్వకారణమవుతున్నారన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వినీశ్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సిఐటియు సుల్తానాబాద్ మండల కమిటీకి కొత్త ఎన్నిక



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-23 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల సిఐటియు జనరల్ బాడీ సమావేశం స్థానిక ఐబి గెస్ట్ హౌస్ లో జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడే సిఐటియు జిల్లా మహాసభలు నవంబర్ పదిహేను పదహారు తేదీల లో పెద్దపల్లి పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభల నిర్వహణకు అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సుల్తానాబాద్ సిఐటియు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల కన్వీనర్ గా తాండ్ర అంజయ్య, కమిటీ సభ్యులుగా బ్రహ్మచారి, పూసాల సంపత్,మాతంగి రాజమల్లు, భగవాన్, ప్రశా%శీ%త్, ఆరేపల్లి సురేష్, ఎండి,మంజూర్, ఆవునూరి కుమార్, పోగుల తిరుపతి, గున్నాల అన్నపూర్ణ, తుడిచెర్ల స్వరూప, నరసింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా చాతల శివ ఆధ్వర్యంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-23 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఒక అభిమాని ఉంటే చాలని, రెబల్ స్టార్ కృష్ణరాజు వారసుడిగా సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ప్రభాస్ ఇప్పుడు కోట్లాది ఫ్యాన్స్ సంపాదించుకున్నారన్నారు. అలాగే ఫ్యాన్స్ అందరు గర్వపడేలా సినిమాలు చేస్తూ తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకొని తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నాడన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో సినిమాలు తీయాలని,వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూసాల రాకేష్, నిట్టూరి నిఖిల్, ఎలిగేడు ప్రశాంత్, జానీ, వేణు, సందీప్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### వాణిజ్య పంటల సాగుతో ఆదాయం పెంచుకోవాలని పిలుపు

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-23 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో సన్న వడ్లకు ఎప్పుడు కూడా బోనస్ ఇవ్వని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోని మాజీ మంత్రులు ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రైతుల సంక్షేమాన్ని పట్టని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. పంటల మార్పిడి వల్ల సారవంతమైన భూములు తయారు అవుతాయని, ఎమ్మెల్యే చెప్పారు. రైతులు పంటల మార్పిడి పై దృష్టి సారించాలని కోరారు. ఐకెపి సెంటర్ లో ఉన్న చోట్ల కూడా పిఎసిఎస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణు, డిసిఒ, శ్రీమాల, డిఎం, శ్రీకాంత్, డీఎంవో, ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డిప్యూటీ ఎమ్మార్వో రాకేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పడాల అజయ్ గౌడ్, పన్నాల రాములు, అమిరి శెట్టి రాజలింగం, దుగ్యాల సంతోష్ రావు, టీకే ప్రభాకర్,మెంగాని శ్రీనివాస్ సీఈవో బూరుగు సంతోష్ ,ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది ఆరేపల్లి రాజు శ్యామ్,జిల్లా అధికారులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అండర్ బ్రిడ్జి వద్ద యాస్ ట్యాంకర్ బోల్తా

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 23 : కొత్తగూడెం అండర్ బ్రిడ్జ్ వద్ద ఉదయం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో యాష్ ట్యాంకర్ బోల్తా పడింది. డ్రైవర్ అతివేగం ఇందుకు కారణమని ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు . ముందుగా వెళ్తున్న ఆటో ట్రాలీని స్వల్పంగా ఢీ కొట్టడంతో ట్రాలీ కొద్దిగా దెబ్బతిన్నా ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.



## మహా పాదయాత్ర చేస్తూ స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన హైతబాద్ స్వాములు

### ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి.

చేవెళ్ల...అక్టోబర్23(వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడ గ్రామం నుండి 17కు బయలుదేరిన గురుస్వామి మహా పాదయాత్ర గురువారం రోజున కర్నూలుకు సమీపంలో పుల్లూరు మహావీర్ జైన మందిరంలో భిక్షా కార్యక్రమం కోసం ఆగడం జరిగింది. భిక్షా కార్యక్రమాన్ని గురు స్వామి మహా పాదయాత్ర బృందంలో పాదయాత్రగా వస్తున్న హైతబాద్ సన్నిధానం స్వాములు మల్లేష్ స్వామి, ప్రవీణ్ స్వామి, బబ్లు స్వామి, కుమార్ స్వామి, సందీప్ స్వామి, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ మహా పాదయాత్రలో పాల్గొంటూ స్వాములకు ఈరోజు భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్వాములు నిజంగా ఎంతో ధన్యులని శుభ కార్తీకమాసంలో స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించడం వారి పూర్వజన్మ సుకృతమే అని గురుస్వామి తెలియజేశారు. మమ్మల్ని ముందుకు నడిపించాలని శ్రీ శ్రీ స్వామి వారిని వేడుకుంటున్నట్లు ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి అన్నారు. ఈ భిక్షా కార్యక్రమంలో గురు స్వాములు ఎనికేపల్లి ముత్యంరెడ్డి గురుస్వామి, వేమారెడ్డి గురుస్వామి, నస్కల్ గోపాల్ రెడ్డి గురుస్వామి, యాదయ్య గురుస్వామి, మన్నాపల్లి సిద్దు స్వామి, శంకర్ పల్లి రఘురాంరెడ్డి గురుస్వామి, మున్నా స్వామి, శ్రీరామ్ నగర్ రఘురాం రెడ్డి స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి స్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి స్వామి, వట్టినాగులపల్లి విట్టల్ స్వామి, కందవాడ రామ్ రెడ్డి స్వామి, వివిధ గ్రామాల్లో గురు స్వాములు, హైతబాద్, చందనవెల్లి గ్రామాల నుండి వచ్చి స్వాముల సభలో పాల్గొన్న భక్తులందరి పైన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు గురుస్వామి తెలియజేశారు.

## నాగార్జునసాగర్ టు మిర్యాలగూడెం బస్సు సౌకర్యం కల్పించండి

### ప్రయాణికుల వినతి




నాగార్జునసాగర్ అక్టోబర్ 23 వాయిస్ టుడే ప్రతినిధి: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ కు వివిధ డిపోల నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు,నాగార్జునసాగర్ నుండి మిర్యాలగూడెం వెళ్లే ప్రయాణికులకు నేరుగా వెళ్లే బస్సులు లేకపోవడం వల్ల హాలియా వరకు వెళ్లి అక్కడినుండి మరో బస్సులో మిర్యాలగూడెం వెళ్ళవలసి వస్తుంది, అలాకాకుండా నాగార్జునసాగర్ టు మిర్యాలగూడెం సర్వీసులు నడిపితే ప్రజలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని ప్రజలు అంటున్నారు,అలాగే నాగార్జునసాగర్ నుండి మల్లేపల్లికి ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేయడం వల్ల నాగార్జునసాగర్ నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు ఎంత గానో ఉపయోగ పడుతుంది,ఆంధ్ర నుంచి వచ్చే బస్సులు ఒక్కొక్కసారి ప్రయాణికులతో పూర్తిగా నిండిపోవడంతో బస్సులు ఆపకుండా వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయి. మల్లెపల్లి నుంచి నాగార్జునసాగర్ కు సర్వీసులు నడిపితే ప్రయాణికులకు సౌకర్యం గా ఉంటుందని ప్రయాణికులు కోరుతున్నారు.



## స్కూటీ, కారు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 23 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల అంజయ్య-నీరజ ఇద్దరు కూతుళ్లు. ఇటీవల పెద్ద కుతూరుకు జ్వరం వచ్చి కొనరావుపేట మండలం నిమ్మపల్లి అమ్మ వాళ్ళ ఇంటికి నీరజ... ఇద్దరు కూతుళ్లతో వెళ్ళింది. ఇక గురువారం నీరజ వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంటి నుంచి, ఇద్దరు కూతుళ్ళతో అత్తవారింటికి బయలుదేరింది.

ఈ క్రమంలో సిరిసిల్లలో తెలిసిన వ్యక్తి స్కూటీపై తన పెద్ద కూతురును ఎక్కించి, నీరజ ఆటోలో సిరిసిల్ల మొదటి బైపాస్ గుండా పయనం అయ్యారు. ఈ క్రమంలో కే-కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న స్కూటీని కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో పిట్టల సాన్విత (9), మేస్త్రి పనిచేసుకునే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజేరియా(37) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.